చదువు
■ e-mail: edc@eenadu.in
10
హైదరాబాద్
ఈనాడు
బుధవారం జులై 19, 2023

నోటిఫికేషన్స్

ప్రభుత్వ ఉద్యోగాలు

టీసీఐఎల్‌లో ఎగ్జిక్యూటివ్ అసిస్టెంట్, టెక్నికల్ అసిస్టెంట్‌లు

న్యూదిల్లీలోని టెలికమ్యూనికేషన్స్ కన్సల్టెంట్స్ ఇండియా లిమిటెడ్ (టీసీఐఎల్) కాంట్రాక్ట్ ప్రాతిపదికన సైబర్ సెక్యూరిటీ విభాగంలో 50 పోస్టులకు దరఖాస్తులు కోరుతోంది.

పోస్టులు: సీనియర్ టెక్నికల్ ప్రోగ్రామ్ మేనేజర్, ఆండ్రాయిడ్/ ఐవోఎస్ సెక్యూరిటీ రిసెర్చర్, డార్క్ వెబ్ రిసెర్చర్, సైబర్ లా ఎక్స్‌పర్ట్, సైబర్ ఇన్వెస్టిగేషన్ అండ్ ఫోరెన్సిక్ స్పెషలిస్ట్, వల్నరబిలిటీ అండ్ థ్రెట్ మేనేజ్‌మెంట్ ప్రొఫెషనల్, ఎగ్జిక్యూటివ్ అసిస్టెంట్ (ప్రొక్యూర్‌మెంట్), ఎగ్జిక్యూటివ్ అసిస్టెంట్ (ఆఫీస్ ఎక్స్‌పర్ట్), టెక్నికల్ అసిస్టెంట్

అర్హత: సంబంధిత విభాగంలో డిగ్రీ, పీజీతో పాటు పని అనుభవం.

ఎంపిక: స్కిల్ టెస్ట్, ఇంటర్వ్యూ ఆధారంగా.

దరఖాస్తు పంపాల్సిన ఈ-మెయిల్: csp.mha@tcil.net.in

దరఖాస్తుకు చివరి తేదీ: 04/08/2023.

వెబ్‌సైట్: https://www.tcil.net.in/index.php

ప్రవేశాలు

ఆచార్య నాగార్జున (దూరవిద్య)లో యూజీ, పీజీ

గుంటూరులోని ఆచార్య నాగార్జున యూనివర్సిటీ, సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ 2023-24 విద్యాసంవత్సరానికి కింది కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.

1. పీజీ ఆర్ట్స్ ప్రోగ్రామ్: ఎంఏ, ఎంఎస్‌డబ్ల్యూ
2. యూపీ ఆర్ట్స్ ప్రోగ్రామ్: బీఏ
3. లైబ్రరీ ప్రోగ్రామ్: బీఎల్ఐఎస్సీ, ఎంఎల్ఐఎస్సీ
4. పీజీ కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ ప్రోగ్రామ్: ఎంకాం
5. యూజీ కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ ప్రోగ్రామ్: బీకాం, బీబీఏ
6. సర్టిఫికెట్/ డిప్లొమా ప్రోగ్రామ్

అర్హత: కోర్సును అనుసరించి పదో తరగతి, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ.

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 31-07-2023.

వెబ్‌సైట్: http://anucde.info/default.asp

ఎన్‌పీబీఐ, మొహాలీలో పీహెచ్‌డీ

మొహాలీలోని నేషనల్ అగ్రి-ఫుడ్ బయోటెక్నాలజీ ఇన్‌స్టిట్యూట్ (ఎన్‌ఏబీఐ) ఆగస్టు-సెప్టెంబర్ 2023 సెషన్‌కు సంబంధించి పీహెచ్‌డీ ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.

పీహెచ్‌డీ (బయోటెక్నాలజీ) సీట్ల సంఖ్య: 31.

కోర్సు వ్యవధి: అయిదు నుంచి ఏడేళ్లు.

పరిశోధనాంశాలు: అగ్రికల్చరల్ బయోటెక్నాలజీ, ఫుడ్ బయోటెక్నాలజీ, న్యూట్రిషన్ బయోటెక్నాలజీ, ప్లాంట్ మాలిక్యులర్ బయాలజీ, బయోఇన్ఫర్మేటిక్స్, నానోబయోసైన్సెస్, పోస్ట్-హార్వెస్ట్ టెక్నాలజీ, ఫంక్షనల్ ఫుడ్స్, జెనోమిక్స్, కంప్యూటేషనల్ బయాలజీ.

అర్హత: కోర్సును బట్టి ఎంఎస్సీ, ఎంటెక్, ఎంఫార్మసీ, ఎంవీఎస్సీ, ఎంబీబీఎస్.

ఎంపిక: విద్యార్హత, ఇంటర్వ్యూ ఆధారంగా.

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 31-07-2023.

ఇంటర్వ్యూ తేదీ: 24-08-2023.

వెబ్‌సైట్: https://nabi.res.in/

ఐఎస్‌టీడీ, న్యూదిల్లీలో పీజీ డిప్లొమా

న్యూదిల్లీలోని ఇండియన్ సొసైటీ ఫర్ ట్రైనింగ్ అండ్ డెవలప్‌మెంట్ 2023 విద్యా సంవత్సరానికి పీజీ డిప్లొమాలో ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. ఈ ప్రోగ్రామ్‌కు విద్యామంత్రిత్వశాఖ గుర్తింపు ఉంది.

పోస్ట్ గ్రాడ్యుయేట్ ఇన్ ట్రైనింగ్ అండ్ డెవలప్‌మెంట్ డిప్లొమా

వ్యవధి: 18 నెలలు (కరస్పాండెన్స్ ప్రోగ్రామ్)

అర్హత: గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి డిగ్రీ. ఏదైనా విభాగంలో పీజీ/ పీజీ డిప్లొమా ఉత్తీర్ణులైనవారూ దరఖాస్తు చేసుకోవచ్చు.

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ (జులై బ్యాచ్): 21-07-2023.

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ (జనవరి బ్యాచ్): 30-11-2023.

వెబ్‌సైట్: https://www.istd.in/

అప్రెంటిస్‌షిప్

వైజాగ్ స్టీల్ ప్లాంటులో 250 ఖాళీలు

రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్‌కు చెందిన విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ (వైజాగ్ స్టీల్)... 2023 ఆగస్టు బ్యాచ్‌కు సంబంధించి వివిధ బ్రాంచుల్లో అప్రెంటిస్‌షిప్ శిక్షణకు దరఖాస్తులు కోరుతోంది.

★ గ్రాడ్యుయేట్ అప్రెంటిస్‌షిప్ ట్రైనీ: 200
★ టెక్నీషియన్ అప్రెంటిస్‌షిప్ ట్రైనీ: 50

మొత్తం ఖాళీలు: 250.

విభాగాలు: మెకానికల్, ఎలక్ట్రికల్/ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్, కంప్యూటర్ సైన్స్/ ఐటీ, మెటలర్జీ, ఇన్‌స్ట్రుమెంటేషన్, సివిల్, కెమికల్, ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీరింగ్, సెరామిక్స్, మైనింగ్, కెమికల్.

స్టైపెండ్: ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్‌లకు నెలకు రూ.9,000; డిప్లొమా ఇంజినీరింగ్ అభ్యర్థులకు రూ.8,000.

శిక్షణ వ్యవధి: ఒక సంవత్సరం.

అర్హత: 2021/ 2022/ 2023 విద్యా సంవత్సరాల్లో సంబంధిత విభాగంలో డిప్లొమా, బీఈ/ బీటెక్.

ఎంపిక: డిప్లొమా, బీఈ/ బీటెక్‌లో సాధించిన మార్కులు, ఇంటర్వ్యూ ఆధారంగా.

గూగుల్ ఫాం ద్వారా దరఖాస్తుకు చివరి తేదీ: 31-07-2023.

వెబ్‌సైట్: https://www.vizagsteel.com/index.asp

చదువు
కెరియర్, ఉన్నతవిద్యలకు సంబంధించి మీకు ఏ సందేహాలున్నా వాటిని మాకు పంపండి. నిపుణులు సమాధానాలు ఇస్తారు.
మా చిరునామా: చదువు, ఈనాడు కార్యాలయం, అనాజ్‌పూర్, అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, రామోజీ ఫిల్మ్‌సిటీ – 501 512 edc@eenadu.in

సమాచార వ్యవస్థలకు సురక్షిత కవచం!

కంప్యూటర్ సైన్స్ సంబంధిత స్పెషలైజేషన్లలో సైబర్ సెక్యూరిటీ ఓ ముఖ్యమైన బ్రాంచి. ఆధునిక ప్రపంచంలో దీనికి ఎనలేని ప్రాముఖ్యం లభిస్తోంది. అందుకే ఇంజినీరింగ్ ప్రవేశాల్లో విద్యార్థుల నుంచి దీనికి విశేష ఆదరణ లభిస్తోంది. ఈ బ్రాంచిని ఎంచుకునే వారు నాలుగేళ్ల వ్యవధిలో ఏ అంశాలు నేర్చుకుంటారు? ఉపాధి అవకాశాలు ఏమేం ఉంటాయి? తెలుసుకుందాం!

సైబర్ సెక్యూరిటీ అనేది డిజిటల్ డాడుల నుంచి సిస్టమ్‌లు, నెట్‌వర్క్‌లను రక్షించే పద్ధతి. ఈ సైబర్ దాడులు సాధారణంగా సున్నితమైన సమాచారాన్ని అనధికారికంగా యాక్సెస్ చేయడం, మార్చడం లేదా నాశనం చేయడం లక్ష్యంగా ఉంటాయి. ఈ పెను ప్రమాదాల నుంచి సమాచార వ్యవస్థలను పటిష్ఠ కవచంలా రక్షించడంలో సైబర్ భద్రతా నిపుణులు కీలక పాత్ర పోషిస్తారు. వీరు సైబర్ భద్రతకు ఏర్పడే అపాయాలు, ఎదురయ్యే బెదిరింపులు, దుర్బలత్వాల నుంచి బయటపడేందుకు నిరంతర అప్రమత్తతతో సురక్షిత దుర్గంలా పనిచేస్తారు. దీనికోసం వీరు భద్రతా ఈవెంట్‌ల పర్యవేక్షణ, దర్యాప్తు, విశ్లేషణ, దర్యాప్తులను నైపుణ్యంతో చేపడతారు.

ఏమేం నేర్చుకుంటారు?

మొదటి సంవత్సరం

పైతాన్ ప్రోగ్రామింగ్ లాంగ్వేజ్, సైబర్ సెక్యూరిటీ ఫౌండేషన్, కంప్యూటర్ సైన్స్ కోర్ కాన్సెప్ట్‌లను నేర్చుకుంటారు. ఈ మాడ్యూల్‌లో విద్యార్థులు లాజిక్, బూలియన్ ఆల్జీబ్రా, సెట్ థియరీ, ప్రాబబిలిటీ, స్టాటిస్టిక్స్, రిలేషన్స్, ఫంక్షన్‌లు, మాడ్యులర్ అరిథ్‌మెటిక్ వంటివి అభ్యసిస్తారు.

రెండో సంవత్సరం

ఎథికల్ హ్యాకింగ్ కోర్సు ద్వారా హ్యాకింగ్ ప్రాథమికాంశాలను అధ్యాపకులు బోధిస్తారు. డేటా బేస్ సెక్యూరిటీ ద్వారా విద్యార్థులు వివిధ డేటా బేస్ భద్రతా నమూనాలను అధ్యయనం చేస్తారు.

మూడో సంవత్సరం

డేటాను బ్లాక్‌లుగా రూపొందిస్తారు. ప్రతి బ్లాక్‌లో లావాదేవీలు/ వాటి బండిల్ ఉంటుంది. ప్రతి కొత్త బ్లాక్, దాని ముందున్న అన్ని బ్లాక్‌లనూ క్రిప్టోగ్రాఫిక్ చెయిన్‌లో కలుపుతుంది, ఆ విధంగా ట్యాంపర్ చేయడం దాదాపు అసాధ్యం. వీటిని కూలంకషంగా అభ్యసిస్తారు.

నాలుగో సంవత్సరం

రియల్ టైమ్ అప్లికేషన్స్, క్లౌడ్ సెక్యూరిటీ ద్వారా వ్యాపార బాహ్య, అంతర్గత భద్రతను పరిష్కరించడానికి రూపొందించిన విధానాలు నేర్చుకుంటారు. మాల్‌వేర్, వైరస్‌లు, ఇతర ఇన్‌ఫెక్షియస్ ప్రోగ్రామ్‌ల నుంచి రక్షణ, డేటా రక్షణ, సమాచార లీక్‌ల నివారణ, హ్యాకర్ల నుంచి రక్షణ సాధ్యమవుతాయి. తద్వారా వినియోగదారుల సమాచార వ్యవస్థలు దెబ్బతిన కుండా రక్షణ ఏర్పడుతుంది.

ఈ నైపుణ్యాలు తప్పనిసరి

1 హ్యాకింగ్‌పై అవగాహన: సైబర్-దాడుల నుంచి కాపాడుకోవడానికి నైతికంగా ఎలా హ్యాక్ చేయాలో తప్పక తెలుసుకోవాలి. సిస్టమ్‌పై జరిగిన దాడిని అర్థం చేసుకోవడంలో, సమర్థ పరిష్కారాన్ని కనుగొనడంలో ఈ నైపుణ్యాన్ని అభివృద్ధి చేయడం మొదటి దశ.

2 క్లౌడ్ సెక్యూరిటీ: భవిష్యత్తులో నష్టాన్ని నివారించడానికి సంస్థలు తమ డేటాను క్లౌడ్‌లో నిల్వ చేస్తున్నాయి. అయితే సైబర్-దాడుల నుంచి సురక్షితంగా ఉంచడం కూడా చాలా అవసరం. ఆ డేటాను రక్షించడానికి సంస్థలకు క్లౌడ్ భద్రత ద్వారా నిర్వహించే వృత్తిపరమైన భద్రత అవసరం.

3 కంప్యూటర్ ఫోరెన్సిక్ నైపుణ్యాలు: సమాచారాన్ని ప్రచారం చేయడానికి, కంప్యూటర్ ఫోరెన్సిక్స్, సైబర్‌సెక్యూరిటీ సాధారణంగా చేతులు కలిపి పనిచేస్తాయి. మీరు కంప్యూటర్ ఫోరెన్సిక్స్ ఫౌండేషన్‌లో నైపుణ్యం పెంచుకుంటే అది మీ సైబర్ సెక్యూరిటీ కెరియర్ విజయవంతంగా ముందుకు సాగడానికి తోడ్పడుతుంది. దాడుల నివారణకూ, పరిష్కారాలు కనుగొనడానికీ కంప్యూటర్ ఫోరెన్సిక్స్- సైబర్ సెక్యూరిటీ నైపుణ్యాలు 'డిజిటల్ మేధ'గా చెప్పవచ్చు. అందువల్ల ఈ రెండు నైపుణ్యాలూ ఒకదానికొకటి ప్రయోజనకరంగా ఉంటాయి.

4 బ్లాక్‌చెయిన్ సెక్యూరిటీ: మొబైల్, ఐఓటీ పరికరాలు, సప్లై చెయిన్ ఇంటిగ్రేషన్, నెట్‌వర్క్ నియంత్రణ, గుర్తింపు పరిష్కారాలతో సహా వివిధ భద్రతా వ్యవస్థలు బ్లాక్ చెయిన్ టెక్నాలజీపై నిర్మితమయ్యే అవకాశం ఉంది. డాడి చేసే వ్యక్తి బ్లాక్‌చెయిన్‌ను నాశనం చేయడానికో, పాడు చేయడానికో గ్లోబల్ నెట్‌వర్క్‌లోని ప్రతి కంప్యూటర్‌నూ నాశనం చేయాల్సి ఉంటుంది. అది ఆచరణలో సాధ్యం కాదు కాబట్టి ఇది అపూర్వమైన డేటా భద్రతను అందిస్తుంది. అటువంటి నెట్‌వర్క్‌లోకి ప్రవేశించడం, చొచ్చుకుపోవటంలో ఉండే సంక్లిష్టత కారణంగా బ్లాక్‌చెయిన్ భద్రత హ్యాక్ అయ్యే ప్రమాదం తక్కువ.

5 ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ): ఈ కృత్రిమ మేధ భద్రతా నిపుణులూ, సాంకేతిక నిపుణులకు సహాయపడే అత్యంత అధునాతన భద్రతా కార్యక్రమాల్లో ఒకటి. అందుకే ఈ నైపుణ్యం అవసరం.

6 ప్రోగ్రామింగ్ స్కిల్స్: ఏ సైబర్ సెక్యూరిటీ ప్రొఫెషనల్‌కి అయినా ప్రోగ్రామింగ్ లాంగ్వేజ్‌ను అర్థం చేసుకోవడం చాలా కీలకం. జావా, పీహెచ్‌పీ, సీ, సీ++ మొదలైన భాషల పరిజ్ఞానంతో వారు దాడుల అవకాశాలను సులభంగా గుర్తించవచ్చు. అంతే కాదు- తదనుగుణంగా దాడి చేసేవారినీ ఎదుర్కోవచ్చు.

7 సమస్యా పరిష్కార సామర్థ్యం: సైబర్ సెక్యూరిటీ నిపుణులకు సమస్యలు ఎప్పుడైనా చుట్టుముట్టవచ్చు. అందువల్ల ఎల్లప్పుడూ సమస్య-పరిష్కార విధానం పెంపొందించుకోవాలి. దీనివల్ల అత్యంత క్లిష్టమైన భద్రతా సవాళ్లను పరిష్కరించడానికి అసాధారణ మార్గాలను కనుగొనటానికి అవకాశం ఉంటుంది.

ఉద్యోగ హోదాలు

✦ సైబర్ సెక్యూరిటీ స్పెషలిస్ట్ ✦ పెనెట్రేషన్ టెస్టర్ ✦ సైబర్ సెక్యూరిటీ ఆర్కిటెక్ట్ ✦ సెక్యూరిటీ/ సైబర్ సెక్యూరిటీ ఇంజినీర్ ✦ సెక్యూరిటీ అడ్మినిస్ట్రేటర్ ✦ సెక్యూరిటీ ఆడిటర్ ✦ సెక్యూరిటీ డైరెక్టర్ ✦ సెక్యూరిటీ కన్సల్టెంట్ ✦ క్రిప్టోగ్రాఫర్ ✦ చీఫ్ ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ ఆఫీసర్ ✦ వల్నరబిలిటీ అసెసర్ ✦ ఫోరెన్సిక్ ఎక్స్‌పర్ట్ ✦ సోర్స్ కోడ్ ఆడిటర్ ✦ సెక్యూరిటీ మేనేజర్

సగటు జీతం: రూ. 5.1 లక్షల నుంచి రూ. 25.8 లక్షల వార్షిక వేతనం

ప్రసిద్ధ నియామక సంస్థలు

సైబర్ సెక్యూరిటీలో నైపుణ్యాలు ఉన్నవారిని కింది సంస్థలు ఉద్యోగాల్లో నియమించుకుంటున్నాయి.
★ అమెజాన్ ★ నోకియా ★ ఇన్ఫోసిస్ ★ యాపిల్ ★ బోయింగ్ ★ క్యాపిటల్ వన్ ★ సిస్కో ★ జనరల్ మోటార్స్ ★ ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ న్యూయార్క్ ★ కాగ్నిజెంట్ ★ ఇంటెల్ ★ లాక్‌హీడ్ మార్టిన్ ★ నార్త్‌రోప్ గ్రుమ్మన్ ★ పేషెంట్ ఫస్ట్ ★ పింకర్టన్

సర్టిఫికేషన్ కోర్సులు

✪ సర్టిఫైడ్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ సెక్యూరిటీ ప్రొఫెషనల్ (CISSP) ✪ గ్లోబల్ ఇన్ఫర్మేషన్ అస్యూరెన్స్ సర్టిఫికేషన్ (GIAC) ✪ సర్టిఫైడ్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ ఆడిటర్ (CISA) ✪ సర్టిఫైడ్ ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ ఆఫీసర్ (CISO) ✪ సర్టిఫైడ్ ఇన్ఫర్మేషన్ ప్రొఫెసీ ప్రొఫెషనల్ (CIPP)

- పి. రాజు, అసిస్టెంట్ ప్రొఫెసర్, శ్రీ విష్ణు ఇంజినీరింగ్ కాలేజ్ ఫర్ విమెన్, భీమవరం

వర్క్ ఫ్రమ్ హోమ్

ఫ్రంట్ ఎండ్ డెవలప్‌మెంట్

సంస్థ: యూగెట్‌ఫ్లేస్డ్ టెక్నాలజీ సర్వీసెస్
స్టైపెండ్: నెలకు రూ.15,000
దరఖాస్తు గడువు: జులై 28
అర్హతలు: ఫ్రంట్ ఎండ్ డెవలప్‌మెంట్ నైపుణ్యం, ఆసక్తి ఉన్న విద్యార్థులు
internshala.com/i/82a786

కంటెంట్ రైటింగ్

సంస్థ: గర్ల్ పవర్ టూక్ **స్టైపెండ్:** నెలకు రూ.4,000-8,000 **దరఖాస్తు గడువు:** జులై 28
అర్హతలు: ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడంలో నైపుణ్యం
internshala.com/i/4a5a16

మీన్ స్టాక్ డెవలప్‌మెంట్

సంస్థ: స్టడీమాంక్ **స్టైపెండ్:** నెలకు రూ.10,000- 20,000

తాజా ఇంటర్న్‌షిప్‌లు

దరఖాస్తు గడువు: జులై 28
అర్హతలు: ఎంఈఏఎన్/ఎంఈఆర్ఎన్ స్టాక్ నైపుణ్యం
internshala.com/i/60f5f0

హైదరాబాద్‌లో

ఎడ్యుకేషనల్ లీడ్ డెవలప్‌మెంట్

సంస్థ: ఫ్యూచర్ స్కిల్స్
స్టైపెండ్: నెలకు రూ.12,000
దరఖాస్తు గడువు: జులై 28
అర్హతలు: ఎఫెక్టివ్ కమ్యూనికేషన్
internshala.com/i/4775ed

టెలికాలింగ్

సంస్థ: రిజల్
స్టైపెండ్: నెలకు రూ.7,000-10,000
దరఖాస్తు గడువు: జులై 27
అర్హతలు: టెలికాలింగ్ నైపుణ్యం, ఆసక్తి
internshala.com/i/dbbe28

ఐటీ ఉద్యోగాలకు.. పీహెచ్‌పీ

సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్‌లోకి ప్రవేశించాలంటే ఏళ్లతరబడి శ్రమ పడాల్సిన పనిలేదు. సరైన శిక్షణ, ప్రణాళిక ఉంటే నెలల వ్యవధిలో నచ్చిన ఉద్యోగం సంపాదించవచ్చు. ఆ అవకాశం సులభంగా కల్పిస్తోంది పీహెచ్‌పీ. మరి దీని గురించి ఇంకా తెలుసుకుందామా...

పీహెచ్‌పీ కొత్తగా వచ్చిందేమీ కాదు.. ఎప్పటినుంచో ఉన్నదే అయినా ఎప్పటికప్పుడు కొత్తగా ఆకర్షిస్తోంది. తెలుసా.. ప్రస్తుతం ఉన్న మొత్తం వెబ్ అప్లికేషన్లలో దాదాపు 79.8 శాతం అప్లికేషన్‌లను పీహెచ్‌పీ ఉపయోగించే తయారుచేశారు! అంటే వీటి సంఖ్య దాదాపు 2 కోట్లు. 2020 నుంచి పీహెచ్‌పీ డెవలపర్లకు డిమాండ్ పెరిగింది. కంపెనీలు వీరిని ఎక్కువగా నియమించుకుంటున్నాయి. 2023 చివరినాటికి గత ఏడాది కంటే వీరి నియామకాలు 20 శాతం పెరుగుతాయని అంచనా.

ఏమిటిది?

పీహెచ్‌పీ అంటే 'హైపర్‌టెక్స్ట్ ప్రీప్రాసెసర్'. వెబ్ డెవలప్‌మెంట్‌లో ఉపయోగించే సర్వర్ సైడ్ - స్క్రిప్టింగ్ లాంగ్వేజ్ ఇది. దీన్ని హెచ్‌టీఎంఎల్ కోడ్స్ కోసం కూడా ఉపయోగిస్తుంటారు. దీని సింటాక్స్ చాలావరకూ హెచ్‌టీఎంల్ మాదిరిగానే ఉంటుంది.

» ఇది ఓపెన్ సోర్స్ లాంగ్వేజ్ కావడం వల్ల అందరికీ ఉచితంగా అందుబాటులో ఉంటుంది. సులభంగా నేర్చుకోదగిన భాష. మైఎస్‌క్యూఎల్, పోస్ట్‌గ్రాక్యూఎల్, ఒరాకిల్ వంటి అనేక విధాలైన డేటాబేస్‌లను సపోర్ట్ చేస్తుంది. హెచ్‌టీఎంల్, జావాస్క్రిప్ట్ వంటి వివిధ ప్రోగ్రామింగ్ లాంగ్వేజెస్‌తో అనుసంధానం చేయడానికి వీలుపడుతుంది.

» ఇది ఇండిపెండెంట్.ప్లాట్‌ఫామ్ అంటే పీహెచ్‌పీ ఉపయోగించి డెవలప్ చేసిన అప్లికేషన్స్‌ను ఏ ప్లాట్‌ఫామ్‌లో అయినా రన్ చేయవచ్చు.

» ఇది చాలాకాలం నుంచి మార్కెట్‌లో ఉండటం వల్ల ఈ డెవలపర్ల 'కమ్యూనికే' పెద్దది. అవకాశాలకు, సందేహాల నివృత్తికి కొదవలేదు. ఎప్పటికప్పుడు అప్‌డేట్ అవుతూ ఉండటం వల్ల కొత్త టెక్నాలజీలను అందిపుచ్చుకోగలదు. నూతన అభ్యర్థులకు ఉద్యోగావకాశాలు తెచ్చిపెట్టగలదు.

ఉద్యోగాలు

● దీంతో లభించే ఉద్యోగాల్లో ప్రధానంగా చెప్పుకోవాల్సింది డెవలపర్ గురించి. వీరు సర్వర్‌సైడ్ వెబ్ డెవలప్‌మెంట్‌ను పీహెచ్‌పీ ఉపయోగించి నిర్వహిస్తారు.

● పీహెచ్‌పీలో నేర్చుకునే స్కిల్స్ కేవలం దీనికి మాత్రమే పరిమితం కాదు, ఐటీలో ఎక్కడ పనిచేయాలన్నా ఇవి ఉపయోగపడతాయి. కంప్యూటర్ అండ్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ మేనేజ్‌మెంట్, కంప్యూటర్ ప్రోగ్రామింగ్, సిస్టమ్స్ అనాలిసిస్, సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్.. ఇలా ప్రతి అంశంలోనూ వీటిని వినియోగించుకోవచ్చు.

● తొలుత పీహెచ్‌పీ డెవలపర్‌గా ప్రారంభించి ఆపైన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్, జావా డెవలపర్, కంప్యూటర్ ప్రోగ్రామర్, ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ మేనేజర్.. ఇలా వివిధ బాధ్యతల్లోకి వెళ్లొచ్చు.

● ఇందులో కనీస పరిజ్ఞానంతోనే కెరియర్ మొదలుపెట్టొచ్చు.

ఇంకా..

» ఫేస్‌బుక్‌ను పూర్తిగా పీహెచ్‌పీ ఆధారంగా తయారుచేశారు. వికీపీడియా, వర్డ్‌ప్రెస్, యాహూ వంటి అనేక ప్రముఖ సైట్లు దీనిపై ఆధారపడి పనిచేస్తున్నాయి.

» ఇది నేర్చుకోవాలి అనుకునేవారికి హెచ్‌టీఎంఎల్‌పై ప్రాథమిక నైపుణ్యం, సీఎస్ఎస్‌లో కనీస పరిజ్ఞానం, బేసిక్ ప్రోగ్రామింగ్ ప్రాథమిక అంశాలైన ఊప్స్, ఆరేస్, ఫంక్షన్స్ వంటి వాటిపై అవగాహన ఉండాలి.

» పీహెచ్‌పీ నిపుణులకు వెబ్ ప్రాసెసస్‌ను మేనేజ్ చేయడం, స్క్రిప్టింగ్ ఎర్రర్స్‌ను గుర్తించడం - తొలగించడం, మెనూ డ్రైవెన్ సిస్టమ్స్‌ను తయారుచేయడం.. ఇలాంటి విధులుంటాయి.

కావాల్సిన నైపుణ్యాలు

పీహెచ్‌పీ వెబ్ డెవలప్‌మెంట్, డేటాబేస్ డెవలప్‌మెంట్‌లో ఎన్నో అవకాశాలున్నాయి. దీన్ని ఆన్‌లైన్‌లో నేర్చుకునేలా రకరకాలైన కోర్సులున్నాయి. దీంతోపాటు కమ్యూనికేషన్ స్కిల్స్, విశ్లేషణాత్మక ఆలోచన, సమస్యా పరిష్కారం, ఇతర సాఫ్ట్ స్కిల్స్ ఉన్నవారు ఈ కెరియర్‌లో త్వరితగతిన రాణించగలరు. సాఫ్ట్‌వేర్ ఇంజినీరింగ్ బూట్ క్యాంప్స్, ప్రోగామ్స్, కోర్సుల ద్వారా పీహెచ్‌పీ డెవలప్‌మెంట్ నేర్చుకోవచ్చు.

» ఈ కెరియర్‌లోకి ప్రవేశించాలంటే కాలేజీ డిగ్రీల కంటే టెక్నికల్ అనుభవానికే ఎక్కువ ప్రాముఖ్యం ఉంటుంది.

» జావా - పీహెచ్‌పీ కలిసి పనిచేస్తాయి. అందువల్ల పీహెచ్‌పీ డెవలపర్లకు జావా తెలిసి ఉండటం ఉపకరిస్తుంది.

» పీహెచ్‌పీ డెవలపర్లలో - వెబ్ డెవలపర్, గ్రాఫిక్ డిజైనర్, డేటాబేస్ అడ్మినిస్ట్రేటర్.. వంటి రకాలున్నాయి.

కోర్సులు

పీహెచ్‌పీని వారాల నుంచి నెలల వ్యవధిలో సాధన చేయవచ్చు. పూర్తిగా పరిచయం లేనివారు నేర్చుకునేలా.. పీహెచ్‌పీ ఫర్ బిగినర్స్ (యుడెమీ), వెబ్ అప్లికేషన్స్ ఫర్ ఎవ్రీబడీ (కోర్సెరా), పీహెచ్‌పీ ఫండమెంటల్స్ (ఫ్యూచర్‌లెర్నైట్), పీహెచ్‌పీ విత్ లారావెల్ ఫర్ బిగినర్స్ (యుడెమీ) వంటి ప్రముఖ కోర్సులు ఉన్నాయి. ఈ ఆన్‌లైన్ లెర్నింగ్ ప్లాట్‌ఫామ్స్ నుంచి సర్టిఫికేషన్స్‌తో పీహెచ్‌పీ అండ్ మైఎస్‌క్యూఎల్, మోడర్న్ పీహెచ్‌పీ వెబ్ డెవలప్‌మెంట్, కంప్లీట్ పీహెచ్‌పీ కాన్సెప్ట్స్.. ఇలా వివిధ ప్రోగ్రామ్స్ చేసే వీలుంది.

బ్రాంచి మారాలా..వద్దా తేల్చుకోలేకపోతున్నా

బీఈ (ఈసీఈ) మొదటి సంవత్సరం చదువుతున్నాను. ఈ బ్రాంచితో ఉద్యోగావకాశాలు తక్కువనీ, సీఎస్ తీసుకోమనీ బంధువుల సలహా. బ్రాంచి మారితే ప్రోగ్రామింగ్ కష్టమని విన్నా. ఎటూ తేల్చుకోలేకపోతున్నా. - అరుణ

■ ఉద్యోగావకాశాలు అనేవి బ్రాంచిని బట్టి మాత్రమే కాకుండా నైపుణ్యాలు, విషయ పరిజ్ఞానంపై ఆధారపడి ఉంటాయి. బ్రాంచి మారే నిర్ణయం తీసుకునేముందు మీ దీర్ఘకాలిక, స్వల్పకాలిక ఆశయాలను దృష్టిలో పెట్టుకోండి. అసలు మీరు ఇంజినీరింగ్‌లో మీ ఇష్ట ప్రకారమే చేరారా? ఎవరైనా బలవంతంగా చేర్పించారా? అనేది గుర్తుకు తెచ్చుకోండి. బంధువులు, స్నేహితులు సలహాలు ఇస్తూనే ఉంటారు. కానీ, ఆ సలహాల పర్యవసానాల్ని మీరే భరించాలి. ఇంజినీరింగ్‌లోనే భవిష్యత్తు ఉందనీ, అది కూడా కంప్యూటర్ సైన్స్‌లోనే అనేది అపోహే! అందరూ కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ మాత్రమే చదివితే, అంతమందికి అన్ని ఉద్యోగాలు అందుబాటులో ఉంటాయా? ఈ విషయాన్ని చాలామంది విద్యార్థులు, తల్లిదండ్రులు ఆలోచించడం లేదు.

కంప్యూటర్ సైన్స్ సంబంధిత బ్రాంచిలు చదివిన చాలామంది ప్రోగ్రామింగ్, కోడింగ్ నైపుణ్యాలు లేనందున నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారు. ముందుగా మీరు ప్రస్తుతం చదువుతున్న ఈసీఈని ఇష్టపడుతున్నారా? లేదా? ఈ విషయంపై స్పష్టత పొందండి. మీ జీవితాశయం సాఫ్ట్‌వేర్ ఉద్యోగం అయితే, బ్రాంచి మారే విషయం ఆలోచించండి. ఆసక్తి ఉంటే ఈసీఈ చదివి కూడా భవిష్యత్తులో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ అవ్వొచ్చు. కానీ, కంప్యూటర్ సైన్స్ చదివి ఎలక్ట్రానిక్స్ ఇంజినీర్ అవ్వడం చాలా కష్టం.

బీటెక్ ఈసీఈ చదివిన తరువాత డేటా సైన్స్, మెషిన్ లెర్నింగ్, ఏఐల్లో పీజీ చేసే అవకాశం ఉంటుంది. మేనేజ్‌మెంట్ రంగంలో స్థిరపడాలనుకొంటే ఎంబీఏ చదవొచ్చు. విదేశాల్లో ఉన్నత విద్యకు వెళ్ళే ఆసక్తి ఉంటే, ఎంఎస్‌లో కంప్యూటర్ సైన్స్ చదవొచ్చు. ఈసీఈ చదివినవారికి ప్రభుత్వ ఉద్యోగాలుంటాయి. కంప్యూటర్ సైన్స్ చదివినవారికి అవి పరిమిత సంఖ్యలోనే ఉండటంవల్ల ఆ కొలువులకు విపరీతమైన పోటీ ఉండే అవకాశం ఉంది. ఇంజినీరింగ్ విద్యను అభ్యసించడానికి బ్రాంచి ఎంత ముఖ్యమో, దాన్ని చదివే కళాశాల కూడా అంతే ముఖ్యం. తెలుగు రాష్ట్రాల్లో చాలా ఇంజినీరింగ్ కళాశాలల్లో కంప్యూటర్ సైన్స్ బోధించే నిపుణుల కొరత ఎక్కువగా ఉంది. ప్రముఖ కళాశాలలో ఈసీఈ చదవడం, నాసిరక